మన

# ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 87 సోమవారం , జనవరి 20-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


# ప్రొటోకాల్ పేరుతో చిల్లర రాజకీయాలు

**ప్రోటోకాల్ పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ పార్టీకి తగదు. గత 10 సంవత్సరాలు దుబ్బాకను అభివృద్ధిలో వెనుకకు నెట్టిన నాయకుడు హరీష్ రావు**

**హరీష్ రావు మాయ నుండి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక బిఆర్ఎస్ నాయకులు బయటకు రావాలి బిఆర్ఎస్ పార్టీ చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారు.దుబ్బాకను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**

**జిల్లా కార్యదర్శి, ఏలూరు కమలాకర్.**

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి :అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ నిన్న దుబ్బాక నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ కార్యక్రమాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ పేరుతో చిల్లర రాజకీయాలు చేయడం, దుబ్బాక అభివృద్ధిని అడ్డుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో పార్టీకి సంబంధించిన వ్యక్తులను వేదిక పైన కూర్చోబెట్టి, కొబ్బరికాయలు కొట్టిచ్చిన చరిత్ర ఇక్కడి ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. ఈ రోజు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు తీరు దయ్యాలే వేదాలు వల్లించినట్లు ఉన్నదని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండగా దుబ్బాక నియోజకవర్గంను అన్ని రకాల అభివృద్ధి చేస్తాను అని చెప్పిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు తన నియోజకవర్గం సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్నారని తెలియజేశారు. ఒక దశలో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గలు నాకు రెండు కళ్ళు అని చెప్పిన హరీష్ రావు దుబ్బాక నియోజకవర్గం కన్నును పొడిచి, సిద్దిపేట నియోజకవర్గం అభివృద్ధి చేసుకున్నది నిజం కాదా ఈ విషయాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుబ్బాక ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఈ రోజు సజావుగా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు మాయ నుండి బయటకు రావాలని తెలిపారు.దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకరించాలని తెలిపారు. మీరు ఇదే విధంగా అభివృద్ధిని అడ్డుకుంటే దుబ్బాక మరింత వెనుక పడుతుందని ఇక్కడి ప్రజలు మిమ్మల్ని క్షమించారని మీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేరు అభివృద్ధి చేస్తానని ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని,చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారిని అడ్డుకోవడం





ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. రాబోయే రోజుల్లో మీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే ప్రజలు తిరగబడి తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పుద్దోజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, షేర్ పల్లి స్వామి, కూతురి చందు, వెలుపుల యాదగిరి ముదిరాజ్, దేవర మైపాల్ యాదవ్, జీడిపల్లి రమేష్, బోరేడి హనుమంత రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

- ఈనెల 21-24 వరకు జరిగే గ్రామ వార్డు సభల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తాం
- పాత రేషన్ కార్డులు కొనసాగుతాయి అపోహలు వద్దు
- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేవరకు ప్రక్రియ కొనసాగుతుంది
- గత ప్రభుత్వం పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- ప్రతిపక్ష పార్టీల అబద్ధపు ప్రచారాలు ప్రజలు ఎవరు నమ్మవద్దు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ క్యాప్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అజ్మత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులు యథాతంగా కొనసాగుతాయని పౌరసరఫర శాఖ పేర్కొంది అని అన్నారు. కులగనన సహ కార్డులకు సంబంధించిన ఏ జాబితాలోను పేరు లేని వారి నుంచి ఈనెల 21-24 వరకు జరిగే గ్రామసభల్లో వార్డు సభల్లో కార్డుల కోసం దరఖాస్తులు తీసుకుంటామని అని అన్నారు. రాష్ట్రంలో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందే వరకు జారీ ప్రక్రియ కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు స్పష్టం చేశారు. కుల గణన సామాజిక ఆర్థిక సర్వే పాత రేషన్ కార్డులో జాబితా ఆధారంగా కొత్త రేషన్ కార్డుల జారికి ప్రాథమిక జాబితా రూపొందించాం అని మంత్రి స్పష్టం చేశారు. ఇందులో పేరు లేని వారు గ్రామసభలో వార్డ్ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ప్రభుత్వం పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని అన్నారు. ప్రతిపక్ష పార్టీల అబద్ధం ప్రచారాలు ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. గత పదేళ్లుగా రేషన్ కార్డుల పంపిణీ జరగలేదు. ఉన్నవాళ్లకు పిల్లలు పుట్టారు వేర్వేరు పెళ్లిళ్లు చేసుకున్నారు పేర్లు కూడా కొత్తగా చేర్చలేదు. కొత్త కార్డులో కూడా కొంతమంది అదనపు పేర్లు చేర్చాల్సి ఉంది కాబట్టి వాళ్లు కూడా అప్లై చేసుకున్నారు వాళ్లకు సంబంధించిన పేర్లు ఆడింగ్ ఉంటాయి మరియు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా ఉంటుంది అని అన్నారుతాజాగా ఇచ్చే దరఖాస్తులో ఉండాల్సిన సమాచారం కుటుంబ పెద్ద... ఇతర సభ్యుల పేర్లు, వారి ఆధార్ నంబర్లు కులం ,మతం ,చిరునామా మొబైల్ నెంబర్ ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొమ్మ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ రూరల్ మండల ప్రెసిడెంట్ అనిల్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్ వనజా నవీన్ తదితరులు పాల్గొన్నారు



# విచక్షణ రహితంగా దాడి

**భూ తగాదాల నేపథ్యంలో మండల ముగ్గురు వ్యక్తులపై విచక్షణ రహితంగా దాడి కొడవళ్ళు గుణపాలతో దాడి, ఈ సంఘటనలో గాయపడిన వారు గడ్డం పుష్పలత, గడ్డం కరుణాకర్,గడ్డం జగన్ వీరిని మండల కేంద్రంలోని ఒ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బాధితులు వారి బంధువులు కోరారు.దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు.**

మన ప్రజాప్రతినిధి//ఎల్లారెడ్డిపేట: భూ తగాదాల నేపథ్యంలో మండల కేంద్రానికి ముగ్గురు వ్యక్తులపై విచక్షణ రహితంగా దాడి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు బండలింగంపల్లి గ్రామంలో ఉన్న భూమి వద్దకు వెళ్లారు బోరు మోటర్ సంబంధించిన వస్తువులను తీసుకువస్తుంటే అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ ముగ్గురిపై విచక్షన రహితంగా కొడవళ్ళు గుణపాలతో దాడి, ఈ సంఘటనలో గాయపడిన వారు గడ్డం పుష్పలత, గడ్డం కరుణాకర్,గడ్డం జగన్ వీరిని మండల కేంద్రంలోని ఒ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బాధితులు వారి బంధువులు కోరారు.దాడి చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించామని పోలీసు వారు తెలిపారు





# చంపేస్తా అని బెదిరించిన వ్యక్తి పై కేసు నమోదు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందా కృష్ణ ను ఈ నెల17 వ తేదిన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల మ్మూర్తి కొట్టి చంపాలని వ్యాఖ్యానించడం దుర్మార్గమని,దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన రాష్ట్రాల రిజర్వేషన్ హక్కు తీర్పును అవమానిస్తూ మాట్లాడిన పసులపై వెంటనే కేసు నమోదు చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా వేంసూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వరప్రసాద్ కు ఎమ్మార్పీఎస్ నేతలు కలపాల ఏసు,దాసు,బాలస్వామి,కృష్ణ లు పిర్యాదు చేస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

మన ప్రజాప్రతినిధి// మేడ్చల్ కీసర దమ్మాయిగూడ :దమ్మాయిగూడ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ కౌన్సిలర్ వెంకటేష్ మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో 4 వార్డులో అభివృద్ధి పనుల్లో భాగంగా మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మరియు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొని కౌన్సిలర్ వెంకటేష్ సమక్షంలో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది ఈ యొక్క అభివృద్ధి పనుల్లో భాగంగా 30 లక్షలు సీసీ రోడ్డు ఈడెన్ గార్డెన్ రోడ్డు మార్కెట్ రోడ్డు ఇందిరానగర్ వెళ్లే దారిలో అడ్డరోడ్డు 25 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ రామలింగేశ్వర కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ల సహకారంతో 35 లక్షల అండర్ డ్రైనేజీ సిసి రోడ్డు పనులను చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది ఇట్టి అభివృద్ధి పనుల్లో భాగంగా 4 వార్డ్ ప్రజలు చామకూర మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ 4వార్డ్ కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్ 4 వార్డ్ ప్రజలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జీవన సార తత్వాన్ని సమాజానికి బోధించిన కవి వేమన

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి : ప్రభుత్వం వేమన జయంతిని నిర్వహించాలి అని విశ్వశాంతి లో వేమన జయంతి వేడుకలు సందర్భంగా వక్తలు పేర్కొన్నారు తన పద్యాలతో తెలుగు భాష వ్యాప్తికి , సమాజ పురోగతికి తోడ్పడిన ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు(జనవరి 19)ఆదివారం సత్తుపల్లి లో జరిగాయి. వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పుష్ప మాలాలంకరణ చేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన శతక పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారుసృజన నిర్వాహకులు మధుసూదన రాజు, రామకృష్ణ మాట్లాడుతూ వేమన పద్యం తెలియని వారు సమాజంలో లేరంటే అతిశయోక్తి కాదన్నారు. వేమన పద్యాలు జీవిత సత్యాలు,సువర్ణాక్షరాలుగానే కాక అనేక జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతున్నాయన్నారు.పద్యాలను నేర్చుకోవడం వలన నైతిక, మానవీయ విలువలు,జ్ఞాపక శక్తి పెంపొందిస్థాయని అన్నారు. విద్యార్థి దశనుండి వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవాలని కోవాలని సూచించారు. ఈ దిశగా కృషి చేస్తున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వేమన జయంతిని నిర్వహించాలని సమావేశంలో ప్రభుత్వానికి సూచించారు.పద్య పఠన విజేతలకు బహుమతులు అందచేసారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శైలజ,మణి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# సిసి రోడ్లు,మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ పిర్జాదిగూడ :మేడ్చల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం లోని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2.8కోట్ల నిధుల తో సిసి రోడ్లు,మరియు పలు అభివృద్ధి శంకుస్థాపన లో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్ర రెడ్డి ,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ ,గారి తో కలిసి శంకుస్థాపన పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో,డిప్యూటీ మేయర్ శివ గౌడ్,స్థానిక కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు





# రింగ్ రోడ్డు పనులను పర్యవేక్షించిన మున్సిపల్ వైస్ చైర్మన్



మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్ : నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింక్ రోడ్లను ఏర్పాటు చేసి దాని ద్వారా రింగ్ రోడ్డు ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి ఈ పనులను లిఆదివారం మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ మంగల్ పేటలోని వెంకటేశ్వర్ల గుడి నుండి డీఎస్పీ కార్యాలయం సమీపము వరకు కొనసాగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి వారికి గల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో ఖేడ్ మున్సిపాలిటీ లో మౌలిక వసతుల సదుపాయాలకు కృషి చేస్తున్నామన్నారు. ఈ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే రైతుల భూములకు ధరలు పెరుగుతాయి అన్నారు. అనేక సంవత్సరాలుగా భూములకు రహదారులు లేక ఇబ్బందులకు గురవుతున్న రైతులకు సమస్యలు దూరమవుతాయి అన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ లు రాజేష్ చౌహాన్, రామకృష్ణ, నర్సింలు నాయకులు జైపాల్ రెడ్డి, మహిపాల్, రైతులు ఏలుగొల్ల దుర్గయ్య, అంజయ్య, గొల్ల భూమన్న, గాండ్ల లింగం, జ్ఞానేశ్వర్, సంగమేష్, తదితరులు ఉన్నారు.

# రవీంద్ర భారతి స్కూల్లో ఫస్ట్ ప్రైజ్

పెనుబల్లి//మనప్రజాప్రతినిధి :. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలో పసుమర్తి వెంకటేశ్వరరావు పెనుబల్లి మండల. బి ఆర్ ఎస్. నాయకులు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్. మాజీ సర్పంచ్ మనవడు పసుమర్తి టిష్యూ కేత్ తెలంగాణ వ్యాప్తంగా 23 వేల మంది విద్యార్థుల్లో 310 పాఠశాలలో దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళ సభ. పి. ఓబుల్ రెడ్డి. పబ్లిక్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు . హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ వారు 2024- 25 నిర్వహించిన సుమే దాస హెరిటేజ్ ఫస్ట్ ప్రైజ్ అందుకున్నారు. కుప్పెనకుంట్ల గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరూ పసుమర్తి టీష్యాకేతు నవీన్ ను వారి కుటుంబం సభ్యులు మరియు పంచాయతీ వారు అభినందించారు.




# పేదలకు జాబ్ కార్డు అందరికీ ఇవ్వాలి

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ. 12వేలు ఇవ్వాలని, సత్తుపల్లి మున్సిపాలిటీలో ఉన్న పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గంగారం ప్రజా సంఘాల కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి మండల కమిటీ సమావేశం కాకాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి పనితో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు పథకం అమలు చేయాలన్నారు. ప్రజా పాలనలో రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందించాలి. కార్డులో పేరు లేని కుటుంబ సభ్యులను చేర్చాలన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మందులు చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు లేనివారికి స్థలాలు కేటాయించి ఇంద్రమిల్లి మంజూరు చేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలో ఎంపిక చేయాలన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో దాదాపు 5వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా ఉందని దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సంవత్సరానికి 12వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి అమలుకు వచ్చేసరికి మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తించకుండా నిర్ణయం చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వం తన ఆలోచనని మార్చుకొని మున్సిపాలిటీ పరిధిలో పేదలకు కూడా 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మునిసిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణరావు, ఎలగం రాములు, ముత్తిని శ్రీను, దేవల్ల రామారావు, బండి వేలాద్రి, సనందన్ రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్యే



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్ నాచారం : నాచారం డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భగా కాలనీలో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్ మొదదలగు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిడి మోహన్ రెడ్డి, కంచర్ల మధుసూదన్ రెడ్డి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా : క్షత్రియ సమాజ్ సంఘం వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బస్వర్ క్షత్రియ సమాజ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కాప్రా పరిధిలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ కాప్రా సర్కిల్ అధ్యక్షుడు కిషోర్ జాయింట్ సెక్రటరీ విజయ్ మహిళ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్ బాబు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్నూరు కాపు సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ముఖ్య అతిథులు ఎం.ఎల్.సి తీన్మార్ మల్లన్న తో కలిసి ఆవిష్కరించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కార్పొరేటర్ పానుగంటి బాబు . ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు రాజేశ్వర్ పటేల్ మరియు సంఘం నాయకులు. యువ నాయకులు శేఖర్ పటేల్, విశ్వనాథ్ పటేల్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరన

మనప్రజాప్రతినిధి// జహీరాబాద్ :పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు ఆధ్వర్యంలో ఝురసంఘం మండల కాంగ్రెసు యువ నాయకులు మాటూరు రాజకుమార్ గ్రామ నాయకులు యువకులతో కలిసి నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో



నాయకులు సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ :రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ సూచనల మేరకు ఆదివారం రోజు ఇల్లంతకుంట కదిరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడుపవలెను అన్నారు.అతి వేగంగా, మద్యం సేవించి




వాహనం నడపకూడదని అన్నారు.మైనర్లకు బైకులు ఇవ్వకూడదు అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండవలెను అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం చేసిన వడ్డెగోని పరమేష్

మనప్రజాప్రతినిధి//హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన మన నకిరేకంటి వెంకులయ్య గారు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది నేడు వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి 10,000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన వడ్డెగోని పరమేష్ గారు ఈ కార్యక్రమంలో ఇరుగంటి దుర్గయ్య గారు బొల్లారం సర్పంచ్ కామొల్ల నర్సింహా గారు బొమ్మపాలా బుచ్చయ్య జంపాలా రాజేష్ చెరుకుపల్లి శేఖర్ నకిరేకంటి వెంకన్న కలకుంట్ల శ్రీనివాస్



దుండుగుల కోటయ్య నకిరేకంటి వెంకన్న వడ్డెగోని కృష్ణయ్య సల్ల లింగయ్య చౌక్కాల రఘు నకిరేకంటి పెద్దులు బొమ్మపాలా నాగరాజు లకడపురం సన్నీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధారం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

సత్తుపల్లి/మనప్రజాప్రతినిధి :ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో శనివారం రోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం నేత మోరంపూడి రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను యావత్ భారత దేశంలో అనేకమంది నాయకులు పూర్తిగా తీసుకుని



పేద ప్రజల కోసం ప్రవేశ పెడుతూ అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు

## గట్టుమైసమ్మ తల్లిని దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్

మన ప్రజాప్రతినిధి//మేడ్చల్ ఘట్కేసర్ :మేడ్చల్ నియోజకవర్గం ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గట్టుమైసమ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్ గార్లతో కలిసి గట్టుమైసమ్మ ను దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ



కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్ కేసర్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు,సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,తూంకుంత మున్సిపాలిటీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

## ఫుట్ పాత్ ఆక్రమణలు

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో వేంసూర్ రోడ్ లోపలికి వెళ్ళాలి అంటే సత్తుపల్లి ప్రజలకి పెద్ద టాస్క్! ఎందుకని అడిగితే సుభాష్ చంద్రబోస్ బొమ్మ దగ్గర నుండి రైతు బజార్ వరకు కాంప్లెక్స్ ఎక్కడుంటాయో ?రోడ్డు మీద షాపులు ఎక్కడ ఉంటాయో ?ప్రజలు బండ్లు ఎక్కడ పెట్టాలో అర్థం కాని పరిస్థితి .రోడ్డు మీద బండి పెట్టి షాపులోకి వెళ్లాలంటే ఇంకో టాస్కు. కస్టమర్ బైక్ ఎక్కడ పెట్టాలో అర్థం కాదు కుండలమ్మేవారి దగ్గర నుండి కొబ్బరిబండాలమ్మేవారు ,ఫ్రూట్స్ అమ్మేవాళ్ళు రోడ్డు మీద ఉన్న ఆటోలు పాలకొట్లు ఇవి గాక రోడ్డు



మీద పెట్టుకొని అమ్ముకునే వాళ్ళు పూలు మార్కెట్ వారు వీళ్ళందరూ కూడా ప్రజలను బెదిరిస్తారు. వీలమళ్ళు ఫుట్పాత్ మీద పెట్టుకోని అమ్ముకునేది కాకుండా ఆ కొట్టు కాడికి వెళ్తే ఈ కొట్టు కాడికి బండి పెట్టకూడదు ఒకళ్ళ మీద ఒకరు అరుచుకోవడం గొడవ పెట్టుకొని జనాల మీద రివర్స్ అవుతారు.నిత్యం సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ కు సత్తుపల్లి నియోజకవర్గం నుండే కాకుండా ఇటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏలూరు, యన్టీఆర్ జిల్లాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ముసలి వాళ్ళు వివిధ రకాల పనుల కోసం సత్తుపల్లి వచ్చి వెళుతూ ఉంటారు.సత్తుపల్లి బస్టాండ్ నుంచి అశ్వారావుపేట రోడ్డు, వేంసూరు రోడ్డు, ఖమ్మం రోడ్డు ఇలా ఏ రోడ్డు చూసినా ఫుట్ పాత్ మీద వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ ఫుట్ పాత్ మొత్తం ఆక్రమించి తమ వ్యాపారాలు చేసుకుంటూ ధనార్జనే లక్ష్యంగా ప్రవర్తిస్తూ రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్ళే ప్రజలను తీవ్రమైన ఆటంకం సృష్టిస్తూ ఉన్నారు.ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.ఇటీవలి కాలంలో ద్విచక్ర వాహనాలు ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఆర్టీసీ బస్టాండ్ దుకాణ సముదాయాలు కానీ ఇతర వ్యాపార సముదాయాలు కానీ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి తమ



ఇష్టం వచ్చినట్టు ఫుట్ పాత్ మొత్తం ఆక్రమించి తమ తమ వ్యాపారాలు చేసుకుంటూ ప్రజలను తీవ్రమైన ఇబ్బందులపాలు చేస్తూ ఉంటే అధికారులు పట్టించుకోవడం లేదు అని పట్టణ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

## వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరంతో రైతుల మోములో చిరునవ్వు

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ : సత్తుపల్లి,రూరల్,జనవరి19,మన ప్రజాప్రతినిధి న్యూస్:- నాడు వ్యవసాయ రంగంలో రైతన్నలు తమ సాగు చేసే పంటకు చీడ,పురుగు వచ్చిన సందర్భంలో మరియు కలుపు పోవడానికి రైతు మరో వ్యవసాయ కూలీ ను తీసుకొని నేరుగా పంట చేలలోకి తమ



కాళ్ళకు చెప్పులు సైతం వేసుకోకుండా దిగి భూమాత ను,పంటను దైవంగా భావిస్తూ నివారణకు దోహదం చేసే క్రిమిసంహారక మందులను పంటకు,కలుపు మొక్కలకు పిచికారి చేసే వారు.అట్టి చేలో జలగలు,తేళ్ళు, జెర్రులు ఉన్న భయపడకుండా పంట సాగు చేసే వారు.కానీ ఇటీవల వ్యవసాయ రంగంలో ఆధునిక యంత్రమైన డ్రోన్ పరికరంలో క్రిమిసంహారక మందును నింపి ఉపయోగించి రైతన్నలు తమ పంట చేల గట్టుపైనే కూర్చొని ఫోన్ ద్వారా,రిమోట్ ద్వారా ఆపరేట్ చేస్తూ సుఖాన్ని దుతున్నారు.డ్రోన్ ల రాకతో రైతన్నల మోములో చిరునవ్వు ఆగుపిస్తుంది.మరో వైపు వ్యవసాయ కూలీలు తమ గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు దొరకకా పట్టణాలకు,నగరాలకు పయనమై దుర్భర జీవనం గడుపుతున్న దుస్థితి దాపురించింది.నేటి ప్రజావాణి రూరల్ రిపోర్టర్ ఆరెంపుల హరిబాబు మండల పర్యటనలో ఓ పంట చేల వద్ద దృశ్యం అగుపించగా నేటి ప్రజావాణి నిఘా నేత్రంలో బంధించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశానుసారంగా జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.జహీరాబాద్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3,62,500ల చెక్కులను అందించారు.చెక్కులు అందుకున్నా లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు ధన్యవాదములు తెలిపారు.




## చెరువులో దూకి దంపతులు ఆత్మహత్య!

సత్తుపల్లి,రూరల్,మన ప్రజాప్రతినిధి న్యూస్:-సత్తుపల్లి మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసిది. వివరాలలోకి వెళ్తే బుగ్గపాడు గ్రామంలో స్థానికంగా నివాసముంటున్న పంతంగి కృష్ణ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ(60 సంవత్సరాలు) పంతంగి సీత(55 సంవత్సరాలు) ఆర్థిక



ఇబ్బందులతో బాధపడుతూ సాయం చేసేవారు లేక మనస్థాపానికి గురయ్యారనితెలుస్తోంది.వేరే దారి లేక శనివారం తెల్లవారుజామున సమీపంలో ఉన్న రావిచెరువు లో దూకి ఆత్మహత్య చేసుకొని శవాలుగా కనిపించారు.వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు వారికి వివాహాలు అయ్యాయని సమాచారం.కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ : మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ,లెనిన్ కృషిని, రచనలను మననం చేసుకుందామని, 2025 జనవరి 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాదులో, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ శని వారం సత్తుపల్లి నీలం రామచంద్ర భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ వెంకన్న మాట్లాడుతూ, జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని, ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అధ్యయనం చేయాలని సభలు,సమావేశా లు నిర్వహించాలని పిలుపునిచ్చిందని తెలిపారు. జారిష్టు రష్యాలో సింబిర్స్క్ అనే



పట్టణంలో ఉన్నత మధ్య తరగతి, విద్యాధిక కుటుంబంలో జన్మించాడని, ఆయన తండ్రి స్కూళ్ల ఇన్స్పెక్టర్ గా పనిచేసేవారని, తల్లి విద్యావంతురాలని ఆయనకు ఒక అన్నయ్య, అక్కయ్య ఉన్నారని, వారి కుటుంబం గొప్ప సంస్కార వంతమైనదని వారు అన్నారు. రష్యాలో జారును హత్య చేయడానికి ప్రయత్నించారనే అభియోగంతో లెనిన్ అన్నయ్యను జారు పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు విచారణ చేయించి ఉరితీసారని వారన్నారు. కామ్రేడ్ లెనిన్ కజానా యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసిస్తుండగా,జారు పోలీసులు కామ్రేడ్ లెనిన్ కు తీవ్రవాద సంఘాలతో సంబంధాలు ఉన్నాయనే పేరు మీద, యూనివర్సిటీ నుండి ఆయనను రస్టి కేట్ చేశారని వారు అన్నారు. ఈ సభలో ప్రారంభోపన్యాసం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్య చేస్తారని,ప్రస్తుత పరిస్థితులలో లెనినిజం ప్రాధాన్యత" అంశంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తారని, రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధి అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ ప్రసంగిస్తారని, పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశే సామ్రాజ్యవాదం అంశంపై లివీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ ప్రసంగిస్తారని, అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టంఅంశంపై జి భార్గవ సోషలిస్టు ఇనిషియేటివ్ కేంద్ర నాయకులు జి భార్గవ్ ప్రసంగిస్తారని,రష్యన్ విప్లవోద్యమంలో సాహిత్యంఅంశంపై ప్రముఖ రచయిత సతీష్ చందర్ ప్రసంగిస్తారని వారు తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శీను, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి తాటి రాజు, కొర్స వెంకటేష్, దుంపరాగవులు, సున్నం కృష్ణ, రెడ్డి వెంకటేష్, కందిమల్ల నాగ ప్రసాద్, నడికుదురు భాస్కరరావు, కృష్ణ, కృష్ణవేణి వెంకటమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన క్యాబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారం

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి : వాసవి క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి సూర్య ప్రకాష్ సమాజంలో ని అన్ని వర్గాల ప్రజలకు విశిష్ట సేవలందిస్తూ సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ పరుగులు తీస్తుందని వాసవి క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి బోడ సాయి సూర్యప్రకాష్ అన్నారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయంలో నిర్వహించిన వాసవి క్యాబినెట్ టీం ఆర్ సి, ఆర్ఎస్, ఐపిసి, డి ఐ, డిపిఓ, డిసి, వాసవి క్లబ్బుల ప్రమాణ స్వీకారం మహోత్సవ సమావేశంలో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తో కలిసి పాల్గొని మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అవసరమైన చేసిన సేవయే చిరకాలం నిలుస్తుందని పేర్కొన్నారు, వాసవి క్లబ్ క్యాబినెట్ టీమ్, క్లబ్బుల కార్యవర్గాలు సంవత్సర పదవీ కాలాన్ని క్రమశిక్షణతో ప్రణాళిక పకడ్బందీగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు, ఈ సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ, బాలికలకు సైకిళ్ళ పంపిణీ, కవలలందరినీ గుర్తించి వినూత్న కార్యక్రమం, గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదయ్యే విధంగా బెలూన్ల ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు, అంతేకాకుండా ఒక వ్యక్తి వంద రోజులపాటు ప్రతిరోజు ఒక మొక్క నాటే విధంగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు, హైదరాబాదులో సుమారు 5 కోట్ల రూపాయలతో బాలికల సంరక్షణ కోసం భవన నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు, త్వరలో స్వర్ణ గిరి మందిరంలో 108 మందికి షష్టిపూర్తి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, స్వయం ఉపాధి పథకం కింద 30 రోజుల శిక్షణ ఇచ్చి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయనున్నట్లు తెలిపారు, వాసవి మాత మందిరాలకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు, పనిచేయని వాసవి వనిత క్లబ్బులను పునరుద్ధరించి వాసవి క్లబ్ పటిష్టతకు సహకరించాలని పిలుపునిచ్చారు, పెండింగ్ లో ఉన్న వాసవి క్లబ్ సురక్ష పథకం 20 కోట్ల రూపాయలను మే నెలలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు, అనంతరం వాసవి క్లబ్ క్యాబినెట్ టీమ్ తో పాటు సుమారు 31 వాసవి క్లబ్లు ప్రమాణస్వీకారం చేశారు, ఈ సమావేశంలో వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ కోశాధికారి వెంపటి శబరినాథ్, ఇంటర్నేషనల్ పి ఆర్ ఓ కోటగిరి రామకృష్ణ, మాజీ గవర్నర్లు వంగవీటి గురుమూర్తి, రాచర్ల కమలాకర్, డి పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, అమ్మకు గౌరవం జిల్లా చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, జిల్లా ఆరోగ్య చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి మాత పారాయణం జిల్లా ఇంచార్జ్ కందిబండ వాసంతి, సాంప్రదాయాలు పండుగలు జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, గెల్లి లక్ష్మీ నరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, వనితా క్లబ్ కార్యదర్శి గరిణెజ్యోతి, కోశాధికారి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




# కార్మికుల అందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలి

మనప్రజాప్రతినిధి// నారాయణఖేడ్ :నారాయణఖేడ్ మున్సిపల్ కార్మికుల అందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలిలి బిల్ కలెక్టర్ వాటర్ సప్లై అటెండర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవిలి నారాయణఖేడ్ మున్సిపల్ కార్మికుల అందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలి ఇప్పటివరకు ఏ మున్సిపాలిటీలో కూడా కొందరు వర్కర్ చెల్లించి మిగతా వాళ్ల తర్వాత చెల్లించే పరిస్థితి లేదు కానీ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో సగం మందికి వేతనాలు చెల్లించి సగం మంది వేతనాలు చెల్లించకపోవడంతో ఈ పద్ధతి సరికాదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ లో ఉన్న మిగతా బిల్ కలెక్టర్ల గాని వాటర్ సప్లై కానీ అటెండర్ ల కూడా వేతనాలు వెంటనే డిమాండ్ చేశారు అధికారులు స్పందించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు



# పోలీసు క్రీడా పోటీలు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం కీడలు ఐక్యతను చాటుతాయి ,పోలీస్ కమిషనర్ క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజంప్, లాంగ్జంప్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 4400 రిలే, 4100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు.తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరక వ్యాయమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటులి కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటుచేసిన ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్లి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆదివారం రోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు,ఎస్సైలు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది స్థానికులు పాల్గొన్నారు.ముందుగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి,ట్రాఫిక్ సిగ్నల్స్ నిరంతర పనితీరు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామని అన్నారు.వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.





# ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ : ఇటీవల మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ఎస్ జె ఎఫ్ ఐ సి ఆర్ సి మానవ హక్కుల సంఘం లకు చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా తెలంగాణ మన హక్కుల సంఘం ఆఫీస్ నందు చెరుకు రమేష్ ముదిరాజ్ మరియు వారి సతీమణి శారద కి ముదిరాజుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజు సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పటికీ అందిస్తానని భరోసా కల్పించారు ప్రజల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ముదిరాజ్ నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో శివంది యాదగిరి ముదిరాజ్ చెరుకు సాంబరాజు ముదిరాజ్ కటికల బిక్షపతి ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్ దండబోయి రవి ముదిరాజ్ బాలచందర్ ముదిరాజ్ రాజు ముదిరాజ్ బండి యాదగిరి ముదిరాజ్ బండి స్వామి ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు




# జవహర్ నగర్ లో 23వ జ్ఞానమాల కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక జవహర్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ ప్రధాన రహదారిపై వున్నా, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయులకు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 23వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు పూలమాలలు వేసి.భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, 26వ డివిజన్ కార్పొరేటర్ పానిగంటి బాబు కళాకారులు గడ్డం గిరి, ఎర్ర రమేష్, గాదె రమేష్ , హాజరై అంబేడ్కర్ కి పూల మాలలు సమర్పించారు.ఈ సందర్భంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 బలవంతపు శ్రమ.బానిసత్వం. దోపిడిని నిషేధిస్తుంది, ఇది వ్యక్తుల హక్కులు గౌరవాన్ని గుర్తిస్తుంది. అని తెలియజేస్తూ ముఖ్య అతిథులకు శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు





# ఆకస్మితిక తనిఖీ ఎల్లయ్య

మనప్రజాప్రతినిధి//ఆందోల్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని అధికారులు మండలాలలో సర్వేలు నిర్వహిస్తున్నారు. అల్లాదుర్గం మండలంలో చిల్వర్ గ్రామపంచాయతీలో ఆదివారం జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య అకస్మితగా తనిఖీలు నిర్వహించారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,పథకాల కొరకు మండలంలో సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులను సూచించారు.





# బైక్ ర్యాలీ తీసిన ఎల్లారెడ్డిపేట పోలీస్‌లు

మనప్రజాప్రతినిధి// ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో సీఐ శ్రీనివాస్ గౌడ్, మరియు ఎస్ఐ రమాకాంత్, ఆధ్వర్యంలో వాహనదారులకు వాహన నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు, అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీసులు బైక్ పై ప్రయాణిస్తున్న బైక్ యజమానులు హెల్మెట్ ధరించాలని డ్రింక్ చేసి వాహనాలు నడపరాదని, అదే విధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,పోలీస్ స్టేషన్ నుండి హెచ్చి పెట్రోల్ బంక్ వరకు తలకు హెల్మెట్ ధరించి బైకు ర్యాలీ నిర్వహించిన ఎస్సై రమాకాంత్,సిఐ శ్రీనివాస్ గౌడ్, ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు

